విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం 5 శ్రీ సత్యసాయి
బుధవారం 29 జూలై 2026

# విద్యార్థి,యువజన ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే








- పుట్టపర్తి లో విద్యార్థి యువజన భాగం రోడ్డుపై బైఠాయింపు
- బాబు పాలనంత అస్తవ్యస్తం, పేపర్ లీకేజీలే, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి
- ప్రభుత్వంపై విశ్వాసాన్ని కోల్పోతున్న ప్రజలు

పుట్టపర్తి, జులై 28 (అనంతప్రభ)

శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో వైఎస్సార్సీపీ విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ఆందోళన వ్యక్తం చేస్తూ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, మెగా డీఎస్సీ--2025 నియామక ప్రక్రియపై వచ్చిన ఆరోపణలపై స్వతంత్ర సంస్థతో సమగ్ర విచారణ జరిపించాలని, అలాగే విద్యాశాఖ పరిపాలనపై ప్రభుత్వం పూర్తి వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ నియామకాల్లో పారదర్శకత, సమాన అవకాశాలు, నిబంధనల అమలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచడంతో పాటు పాఠ్యపుస్తకాలు, విద్యాకానుక, పూర్తి స్థాయి ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన వంటి సంక్షేమ పథకాలను ఆలస్యం లేకుండా అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకుండా నిర్లక్ష్యం చేస్తే పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డీఎస్సీ నియామకాల విషయంలో తరచూ మారుతున్న నిబంధనలు, ప్రత్యేక ఉత్తర్వులపై అభ్యర్థుల్లో అనుమానాలు పెరిగాయని, అలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి అన్ని సందేహాలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. లక్షలాది మంది నిరుద్యోగ యువత జీవితాలకు సంబంధించిన నియామకాలపై ప్రజల్లో విశ్వాసం నెలకొల్పడం ప్రభుత్వ కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యపై ప్రచారం ఒకలా ఉండగా, విద్యార్థుల నమోదు గణాంకాలు మరోలా కనిపిస్తున్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతూ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో చేరికలు పెరుగుతున్న పరిస్థితి ప్రభుత్వ విద్యపై ప్రజల్లో ఏర్పడుతున్న ఆందోళనను సూచిస్తోందన్నారు. కేవలం ప్రచార కార్యక్రమాలతో కాకుండా విద్యా రంగంలో స్పష్టమైన ఫలితాలు కనిపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమ పథకాల అమలులో కూడా ప్రభుత్వం పూర్తి స్థాయిలో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. అర్హులైన ప్రతి విద్యార్థికి ప్రభుత్వ హామీలు అందేలా చర్యలు తీసుకోవాలని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకుండా చూడాలని కోరారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను కొనసాగించి, వాటిని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం అనేక పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, తాగునీరు, విద్యా సామగ్రి వంటి అంశాల్లో సమస్యలు కొనసాగుతున్నాయని, వాటి పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన ఉపాధి హామీలు, ఆర్థిక భరోసా పథకాలను కూడా ఆలస్యం చేయకుండా అమలు చేయాలని కోరుతూ, విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారానే రాష్ట్ర భవిష్యత్తును నిర్మించగలమని తెలిపారు. చివరగా, విద్య అనేది ప్రతి చిన్నారి ప్రాథమిక హక్కు అని పేర్కొంటూ, ప్రభుత్వ విద్యను పరిరక్షించడం అంటే సమాజంలోని పేద, బడుగు, బలహీన వర్గాల భవిష్యత్తును కాపాడటమేనని అన్నారు. విద్యా రంగంలో నాణ్యత, పారదర్శకత, సమాన అవకాశాలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలుగా ఉండాలని తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు.

## గత ప్రభుత్వం చేసిన పాపాలు ప్రజల్ని వెంటాడుతున్నాయి



రాప్తాడు, జులై 28 (అనంతప్రభ)

రాప్తాడు నియోజకవర్గం లో కూటమి యమ్. యల్. ఏ. శ్రీమతి. పరిటాల సునీతమ్మ తెలుగుదేశం ప్రవేశ పెట్టిన ఇంటా ఇంటా కార్యక్రమం లో ఈరోజు దాదాలూరు పంచాయతీ నందు గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాలు నేటికీ ప్రజలను వెంటాడుతున్నాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలం దాదులూరు పంచాయతీలో కూటమి ప్రభుత్వం 2ఏళ్ల నమ్మకం – అభివృద్ధి – సంక్షేమం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే సునీతకు స్థానిక నాయకులు, గ్రామస్తులు, తల్లికి వందనం పథకం వర్తించిన విద్యార్థిని విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. పల్లికి వందనం పథకం మంజూరు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు గారికి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారికి చిన్నారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ తర్వాత స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్తూ రెండేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కనగానపల్లి మండలంతో పాటు దాదులూరు పంచాయతీలో ఎలాంటి అభివృద్ధి చేశారన్నది వివరించారు. మరోవైపు చదువుకునే పిల్లలు ఉన్న ప్రతి ఇంట్లోనూ తల్లికి వందనం పథకం గురించి ఆరా తీశారు. మీకు పథకం వచ్చిందా.. ఎంతమంది పిల్లలు ఉన్నారు.. ఎంతమందికి వచ్చిందన్నది ఎమ్మెల్యే సునీత తెలుసుకున్నారు. ఈ పథకంపై మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. తల్లికి వందనం వర్తింపజేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే సునీతకు చిన్నారులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో రామస్వామి దేవాలయం అభివృద్ధికి నిధులు కేటాయించమని గ్రామస్తులు కోరారు. దీనిపై ఎమ్మెల్యే సునీత సానుకూలంగా స్పందించారు. అయితే గ్రామంలో ఎక్కువ మంది తమకు గత ప్రభుత్వాలలో ఇల్లు కేటాయించినప్పటికీ సాంకేతిక సమస్యల కారణంగా అవి నేటికీ రాలేదన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి వివిధ రకాల సమస్యలను ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకురాగా.. వెంటనే హౌసింగ్ అధికారులతో మాట్లాడారు. సాంకేతికంగా ఉన్న సమస్యలను వారు వివరించారు. వెంటనే వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. అవసరమైతే హౌసింగ్ ఎండి, మంత్రి వద్దకు కూడా ఈ సమస్యను తీసుకెళ్లి పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు కారణంగా ప్రజలు నేటికీ ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని.. ఈ రెండేళ్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు వాటన్నింటినీ సరిచేస్తూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో గతంలో ఎప్పుడు లేని విధంగా రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి గ్రామంలోనూ మేము చేసిన అభివృద్ధి కనిపిస్తోందన్నారు. ప్రతి ఇంటిలోనూ తమకు సంక్షేమ పథకాలు అందాయన్న సంతృప్తి కనిపిస్తోందన్నారు.

## మెగా డీఎస్సీ పై బహిరంగ చర్చకు సిద్ధమా..? వైసిపి నాయకులకు ఎమ్మెల్యే దగ్గుపాటి సవాల్




అనంతపురం, జులై 28 (అనంతప్రభ)

కూటమి ప్రభుత్వం వచ్చి ఇప్పటికి రెండు సంవత్సరాలనుండి ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు, తల్లికి వందనం ప్రతి ఇంట్లో ఎంత మంది చదువుకున్న పిల్లలకు రాష్ట్ర ముక్యమంత్రి ప్రవేశ పెట్టిన తల్లికి వందనం పథకం అయితే నేమి డ్వాక్రా మీహిళలకు వారి వారి స్వంతగా వ్యాపార పరంగా నిలదొక్కుకున్నారు మరియు మెగా డీఎస్సీపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమా అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సవాల్ విసిరారు. అనంతపురంలో మంగళవారం రోజు మెగా డీఎస్సీ పై వైసీపీ నాయకులు చేపట్టిన నిరసన కార్యక్రమాల మీద ఆయన తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కేవలం 150 రోజుల్లో అత్యంత పారదర్శకంగా మెగా డీఎస్సీ పూర్తి చేశారని.. 16347 పోస్టులు భర్తీ చేశారని ఎమ్మెల్యే అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేసి రికార్డు టైంలో దీనిని పూర్తి చేశామన్నారు. అయితే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తుంటే ఓర్వలేని వైసిపి ఇప్పుడు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తాము ఇంటింటికి వెళ్లి వివరిస్తుంటే ప్రజలను డైవర్ట్ చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ప్రజలను స్పందనను చూసి వైసిపి నాయకులు ఓర్వలేకపోతున్నారని ఎమ్మెల్యే విమర్శలు చేశారు. మెగా డీఎస్సీ పై బహిరంగ చర్చకు సిద్ధమని ఇప్పటికే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చెప్పారని.. అయితే ఇప్పటివరకు వైసీపీ నాయకులు చర్చకు రాకుండా రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు చేతనైతే ఆరోపణలు నిరూపించాలని లేకపోతే కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో ఇప్పటివరకు నాలుగు మెగా డీఎస్సీలు నిర్వహించారని ఒక్కచోట కూడా అవినీతి ఆరోపణ లేకుండా పూర్తి చేశారన్నారు. అదే బాటలోని మంత్రి నారా లోకేష్ కూడా అత్యంత పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించారని దగ్గుపాటి అన్నారు. డీఎస్సీ ని ఆపటానికి 238 కేసులు వైసిపి నాయకులు వేసినప్పటికీ వాటిని సమర్థవంతంగా మంత్రి నారా లోకేష్ ఎదుర్కొన్నారన్నారు. పేపర్ లీకేజీ అయిందని స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు జరిగాయని ఇలా ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తున్నారన్నారు. వాటిలో ఏ ఒక్క దానికి కూడా వైసిపి నాయకుల వద్ద ఆధారాలు లేవన్నారు. అలాంటి ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు రావాలని దగ్గుబాటి సూచించారు. వైసిపి హయాంలో గ్రూప్ 2 పోస్టులు భర్తీ చేస్తే అందులో 150 మంది నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వైయస్ హయాంలో డీఎస్సీ నిర్వహిస్తే ఆరోజు కాంగ్రెస్ నేతల పిల్లలకి ఉద్యోగాలు వచ్చాయన్నారు. వైసిపి హయాంలో జరిగిన సచివాలయ ఉద్యోగాల నియామకాల్లో కూడా అనేక అక్రమాలు జరిగాయన్నారు. కనీసం ఐదేళ్లలో ఒక ప్రభుత్వ ఉద్యోగం కూడా ఇవ్వలేదని... ప్రైవేట్ కంపెనీలు రాలేదు ఉద్యోగాలు ఉద్యోగాలు రాలేదని అన్నారు. ఈరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషితో 25 లక్షల కోట్ల పెట్టుబడులు, 25 లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. ప్రత్యేకించి విద్యాశాఖలో అనేక మార్పులు వచ్చాయన్నారు. ఆరోజు ఉపాధ్యాయులను వైన్ షాపుల వద్ద, టాయిలెట్ల వద్ద నిలబెట్టి అవమానించారన్నారు. ఈరోజు అదే ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు తగిన గౌరవం కల్పించిన నాయకుడు మంత్రి నారా లోకేష్ అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి ప్రభుత్వ బడుల్లోకి విద్యార్థులు చేరుతున్నారన్నారు. ఒక్క అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోనే 4,000 మంది విద్యార్థులు ప్రైవేట్ విద్యా సంస్థల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఫ్యాక్షన్ నేపథ్యంతో వచ్చిన గొడ్డలి పార్టీ నాయకులు నిత్యం ఏదో ఒక వివాదం సృష్టించాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. తన సొంత బాబాయిని హత్య చేసిన వారి మాటలను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. గత ఎన్నికల్లో వారిని 11 స్థానాలకు పరిమితం చేశారని వచ్చే ఎన్నికల్లో అవి కూడా రావన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు బుద్ధి తెచ్చుకోవాలని.. లేకపోతే కేసులు ఎదుర్కోక తప్పదని ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు.

## ఉత్తమ సర్పంచ్ జాతీయ అవార్డు గ్రహీత మల్లెల జగదీశ్ కు డిజిహెచ్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనసన్మానం

ఉరవకొండ, జులై 28 (అనంతప్రభ)

ఉరవకొండ ఈరోజు 28.07.2026న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు దళిత గిరిజనుల హక్కుల సాధన సమితి వ్యవస్థాపకులు మీనుగా గోపాల్ ఆధ్వర్యంలో మల్లెల జగదీష్ కు ఘనంగా శాలువలు కప్పి పూల హారాలతో సన్మానించడం అయినది. ఈ కార్యక్రమంలో నాయకులు జై భీమ్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు తమన్న సార్ గారు డిజిహెచ్ఎస్ఎస్ వ్యవస్థాపకులు మీనుగా గోపాల్ గారు మాట్లాడుతూ మల్లెల జగదీష్ గారికి బహుజన సాహిత్య అకాడమీ ద్వారా ఉత్తమ సర్పంచ్ అవార్డులు అందుకోవడం మన దళిత జాతికి ఎంతో గర్వకారణమని అలాగే జగదీష్ విద్యార్థి దశ నుండి విద్యార్థుల సమస్యలపై పోరాటం చేసి విద్యార్థి నాయకుడు గా ఎదుగుతూ సమాజం లో బడుగు బలహీన వర్గాలపై జరుగుతున్న అన్యాయలను చూసి ఎదిరించే స్వభావం కలిగి సమాజసేవ చేయూతరుణంలో చాబాల గ్రామ ప్రజల ఆదరణతో గ్రామానికి సర్పంచ్ గా ఎన్నికై గ్రామ అభివృద్ధికి తన వంతు అహర్నిశలు కష్టపడి పనిచేయడం జరిగింది ఇందుకుగాను బహుజన సాహిత్య అకాడమీ వ్యవస్థాపకులు నల్లారి రాధాకృష్ణ గారు మల్లెల జగదీష్ కు ఉత్తమ సర్పంచ్ జాతీయ అవార్డు ఇచ్చి సత్కరించడం జరిగింది. ఇది మన జాతికి దక్కిన గౌరవంగా భావించి జగదీష్ ను సత్కరించడమైనది ఈ కార్యక్రమంలో జై భీమ్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు ఎం. తమ్మన్న సార్ గారు,



సిపిఐ నియోజకవర్గం అధ్యక్షులు చెన్నరాయుడు,
డి.జి.ఎహ్.ఎస్.ఎస్ నాయకులు లత్తవరం చంద్రశేఖర్, చికలగురికి మరెన్న, జి.వి.ఎస్.ఎస్ రాష్ట్ర నాయకులు సాకే పురుషోత్తం, దళిత నాయకులు చిన్న మూస్టురు ఎర్రిస్వామి,పీసీపీ ప్యాపీలి భీమా,కడమలకుంట పురుషోత్తం,షేక్షనుపల్లి రమేష్,కౌకుంట్ల ధనుంజయ, వెంకటంపల్లి ఎర్రిస్వామి, చిన్న మూస్తురు మల్లి తదితరులు పాల్గొన్నారు

## దగా డీఎస్సీపై 'అనంత' పోరుబాట



అనంతపురం, జులై 28 (అనంతప్రభ)

రాష్ట్రంలో దగాపడ్డ డీఎస్సీ అభ్యర్థులకు అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ
అనంతపురంలో వైఎస్ఆర్సీపీ యువజన, విద్యార్థి విభాగం
ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
ప్రభుత్వ సర్వజనాస్పత్రి ఎదురుగా ఉన్న అనంత వెంకటరెడ్డి విగ్రహం వద్ద నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీ
ర్యాలీలో పాల్గొన్న వైఎస్ఆర్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు విశ్వేశ్వరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, ప్రజాప్రతినిధులు, వైసీపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గాల నేతలు, కార్యకర్తలు
డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ ఆగ్రహం
డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా పేరుతో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపణ
అక్రమాలపై తక్షణం సీబీఐ విచారణ చేయించాల్సిందేనని డిమాండ్
డీఎస్సీ అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలన్న వైఎస్ఆర్సీపీ నేతలు
నిరుద్యోగ భృతి, ఫీజురీయింబర్స్‌మెంట్‌పై గళం విప్పిన విద్యార్థులు, యువత
ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేలు చొప్పున ఇస్తామన్న నిరుద్యోగ భృతి రెండేళ్లుగా ఎందుకివ్వలేదు? అంటూ సూటి ప్రశ్న
ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణం విడుదల చేయాలని డిమాండ్

## విద్యార్థులకు ప్రేమతో సైకిళ్ళు అందిస్తున్నా..ఎమ్మెల్యే అమిలినేని




కళ్యాణదుర్గం, జులై 28 (అనంతప్రభ)

కళ్యాణదుర్గం నియోజకవర్గం విద్యార్థుల పడుతున్న ఇబ్బందులను గుర్తించి వారి చదువులకు ఆటంకం కలగకుండా విద్యను కొనసాగించేందుకు వీలుగా ఉంటుందని ప్రేమతో ఎస్సార్సీ ట్రస్ట్ ద్వారా సైకిళ్లు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..నేడు శెట్టూరు మండలం ములకలేడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామీణ ప్రాంతాల నుంచి పాఠశాలకు వచ్చే 9, 10 తరగతి, ఇంటర్ చదివే విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, పార్టీ పరిశీలకులు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, వాల్మీకి కార్పొరేషన్ వైపీ రమేష్, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి, మండల పార్టీ అధ్యక్షులు టీఆర్ తిప్పేస్వామి, ఎమ్ ఈ ఓ లు శ్రీధర్, వాణిదేవి తహసీల్దార్ ఈశ్వరమ్మ, స్థానిక నాయకులు పాల్గొని విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న 9,10 తరగతి, ఇంటర్ చదివే గ్రామీణ ప్రాంతాల వారికి ఎస్సార్సీ ట్రస్ట్ ద్వారా ఐదు కోట్ల రూపాయలతో ఏడు వేల మూడు వందాల సైకిళ్లు అందిస్తున్నామన్నారు. మేము చేస్తున్న ప్రతి కార్యక్రమానికి మాకు తోడుగా ఉంటున్న ఎస్సార్సీ సంస్థ చైర్మన్ ముత్తినేని రాజగోపాల్ గారు, సంస్థ సీఎఫ్ ఓ షీమా, సంస్థ ఎమ్ డీ అమిలినేని యశ్వంత్ గారు, డైరెక్టర్లు దేవినేని నవీన్ కుమార్, దేవినేని ధర్మతేజ, దేవినేని అవినాష్ గారికి ప్రత్యేక ధనవాదాలు తెలుపుతున్నా అన్నారు..సంస్థ నేడు బీటీపీకి స్వంత నిధులతో పనులు చేస్తున్నారు అని అది కేవలం తాత్కాలికంగా మాత్రమే తరువాత ప్రభుత్వం బిల్లులు చెల్లెస్తుందని, అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ ప్రకటించడంతో మన కళ్యాణదుర్గం ప్రాంతంలో ఎక్కువ మంది నిరుద్యోగ యువత ఉన్నారని తెలుసుకుని ఎక్కడో వెళ్లి లక్షలు వెచ్చించి డీఎస్సీ శిక్షణ తీసుకోలేరన్న ఉద్దేశ్యంతో ఉత్తమ శిక్షణ ఇచ్చే అధ్యాపకులను తీసుకువచ్చి ఇక్కడే వారికి ఉచితంగా శిక్షణతో పాటు, భోజన వసతి కల్పించి నాణ్యమైన స్టడీ మెటీరియల్ అందించామని, కూటమి ప్రభుత్వం డీఎస్సీ నిర్వహించి ఏకంగా పదహారు వేల ఐదు వందాల ఉపాద్యాయులను నియమించిందన్నారు.. కళ్యాణదుర్గం ప్రాంతంలో తిమ్మసముద్రం వద్ద నాలుగు వేల ఎకరాలలో ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, గత ఇరువై ఏళ్లుగా విద్యార్థులకు అండగా ఉన్నామని ఇక ముందు కూడా అది కొనసాగిస్తామని, ఇదే పాఠశాలలో చదివే సచిన్ అనే విద్యార్థికి తల్లిదండ్రులు ఉద్దరు లేరన్న విషయం తెలిసిందని ఆ విద్యార్థి చదువు బాధ్యత పూర్తిగా తాము తీసుకుంటామన్నారు.

AP 4PG 29- 7- 2026 WEDNESDAY qxp_Layout 1 29-07-2026 09:24 AM Page 2



## అనంత ఛాంపియన్షిప్ అథ్లెటిక్స్‌లో విజన్ విద్యార్థుల సత్తా




యాడికి, జూలై 28 (అనంత ప్రభ)
యాడికిలోని విజన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు అనంత ఛాంపియన్షిప్ అథ్లెటిక్స్ పోటీల్లో విశేష ప్రతిభ కనబర్చి పాఠశాలకు పేరు తీసుకొచ్చారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో వివిధ పాఠశాలల విద్యార్థుల మధ్య హోరాహోరీగా జరిగిన పోటీల్లో విజన్ విద్యార్థులు పలు విభాగాల్లో పతకాలు సాధించారు. అండర్ 14 విభాగం 600 మీటర్ల పరుగు పందెంలో జి. శ్రీరంగ కుమార్ తొలి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్‌ను కైవసం చేసుకోగా, అదే విభాగంలో ఎస్. కార్తీక్ మూడో స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్ సాధించాడు. అలాగే 200 మీటర్ల పరుగు పందెంలో హానిత్ రెండో స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్‌ను దక్కించుకున్నాడు. విద్యార్థుల ఈ అద్భుత విజయాల పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ విజేతలను అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు

## ఇంటింటికీ టీడీపీ నేతల ప్రచారం





యాడికి, జూలై 28 (అనంత ప్రభ)
తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు యాడికిలోని 1వ వార్డులో మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకులు విస్తృతంగా ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. వృద్ధాప్య పింఛన్‌ను 3 వేల నుంచి 4 వేలకు పెంచడం, ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించడం, చేనేత కుటుంబాలకు 200 నుంచి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ, విశ్వనాథ్, వెలిగండ్ల ఆదినారాయణ, మేస్త్రి చంద్ర, దాసరి తిరు, మాయకుంట్ల నారాయణస్వామి, పూలతోట శ్రీనివాసులు, చంద్రశేఖర్ రెడ్డి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారా లోకేష్ ఆదోని పర్యటనను విజయవంతం చేయండి: భూపాల్ చౌదరి




ఆదోని, జూలై 28 (అనంత ప్రభ)
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ నెల 29న ఆదోని పర్యటనకు రానున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలని టీడీపీ నాయకుడు భూపాల్ చౌదరి పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఆదోని నియోజకవర్గానికి చెందిన టీడీపీ కార్యకర్తల అభిప్రాయాలు, స్థానిక సమస్యలు, పార్టీ సంస్థాగత బలోపేతానికి సంబంధించిన అంశాలను పార్టీ పరిశీలకులు ఇప్పటికే సేకరించారని, వాటిపై నారా లోకేష్ కార్యకర్తలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నారని భూపాల్ చౌదరి వెల్లడించారు. సాయంత్రం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ మైదానంలోని హెలిప్యాడ్‌కు హెలికాప్టర్ ద్వారా చేరుకున్న అనంతరం అక్కడి నుంచి సభా వేదిక వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమై పార్టీ సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి కార్యకర్త తప్పనిసరిగా పసుపు చొక్కా ధరించి, పార్టీ సభ్యత్వ కార్డును వెంట తీసుకురావాలని సూచించారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అభివృద్ధి, పార్టీ బలోపేతం, కార్యకర్తల ఆత్మగౌరవానికి నారా లోకేష్ పర్యటన కొత్త ఉత్సాహాన్ని తీసుకువస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు

## భక్తిశ్రద్ధలతో శ్రీ పెద్దమ్మ తల్లికి ఆషాఢ బోనాలు



యాడికి, జూలై 28 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో ఆషాఢ బోనాల జాతరను మంగళవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పలు కాలనీలకు చెందిన భక్తులు ఐక్యంగా పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను సిద్ధం చేసి డప్పు వాయిద్యాల నడుమ కాలనీ వీధుల గుండా శోభాయాత్రగా ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబాల సుఖసంతోషాలు, గ్రామాభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. డప్పు వాయిద్యాల సందడి, భక్తుల జైజైధ్వానాలతో హై స్కూల్ గ్రౌండ్ సమీపంలోని నాగుల కట్ట వీధి ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. కులమతాలకు అతీతంగా కాలనీవాసులంతా కలిసి జాతరను విజయవంతం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది

## ఎన్డీఏ సంక్షేమ విజయాలను ఇంటింటా తీసుకెళ్తున్నాం - ఎన్.రాఘువేంద్రరెడ్డి,వాల్మీకి బి.లక్ష్మన్న,ఎన్.విష్ణువర్ధన్‌రెడ్డి



మంత్రాలయం, జూలై 28 (అనంత ప్రభ)
మంత్రాలయం,నియోజకవర్గం,కౌతాళం మండలం దొమ్మలదిన్నె గ్రామంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల విజయాలను ప్రజలకు వివరించే లక్ష్యంతో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ఎన్.రాఘువేంద్రరెడ్డి,జనసేన పార్టీ ఇన్‌చార్జ్ వాల్మీకి బి.లక్ష్మన్న,బీజేపీ ఇన్‌చార్జ్ ఎన్.విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొని ప్రజలను కలిసి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక పింఛన్లను రూ.4,000 నుంచి రూ.6,000 వరకు అందిస్తున్నామని,తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15 వేల ఆర్థిక సాయం,దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు,స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,చేనేత కార్మికులకు 200 నుంచి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,ఆటో డ్రైవర్లకు ఏటా రూ.15 వేల ఆర్థిక సహాయం,అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు ఏటా రూ.20 వేల చొప్పున అందిస్తున్నట్లు తెలిపారు.అలాగే రాష్ట్రవ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్లలో రూ.5కే భోజనం అందిస్తున్నామని,పేదలకు 5 లక్షల ఇళ్ల పంపిణీతో పాటు మరో 5 లక్షల ఇళ్ల పంపిణీకి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.గీత కార్మికులకు మద్యం దుకాణాలు,వడ్డెరలకు మైనింగ్ లీజులు,ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పేదలకు ఉచిత వైద్య సేవలు,మత్స్యకారులకు ఏటా రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను సువర్ణ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉలిగయ్య,టీడీపీ మండల అధ్యక్షుడు సురేష్ నాయుడు,సీనియర్ నాయకులు వెంకటపతి రాజు,అడివప్ప గౌడు,కౌతాళం మండల నాయకులు,టీడీపీ,జనసేన,బీజేపీ కార్యకర్తలు రామలింగ,నాగరాజ్,మహాదేవ్‌తో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

## యువగళం పాదయాత్రలో పెద్దతుంబలం గ్రామానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్



ఆదోని , జూలై 28 (అనంత ప్రభ)
యువగళం పాదయాత్ర సందర్భంగా ఆదోని మండలం పెద్ద తుంబలం గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని రాష్ట్ర జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రివర్యులు నారా లోకేష్కు పెద్ద తుంబలం గ్రామస్తులు, శ్రీరామాలయం కమిటీ సభ్యులు, బీజేపీ నాయకులు, విహెచ్ఎస్ కార్యకర్తలు విలేకరుల ద్వారా విజ్ఞప్తి చేశారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గ్రామం తరఫున శ్రీరామాలయం కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ఆ సందర్భంగా జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ సమక్షంలో గ్రామ సమస్యలను వివరించి వినతిపత్రంతో పాటు శ్రీరామాలయం చిత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. వినతిపత్రంలో పెద్ద తుంబలం గ్రామంలోని వేల సంవత్సరాల చారిత్రక ప్రాధాన్యం కలిగిన, దక్షిణ భారతదేశంలో నక్షత్రాకార నిర్మాణ శైలితో ప్రసిద్ధి చెందిన శ్రీరామాలయాన్ని అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరినట్లు తెలిపారు. అలాగే గ్రామ సమగ్రాభివృద్ధితో పాటు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. సుమారు 40 సంవత్సరాల క్రితం అప్పటి జనాభాను దృష్టిలో ఉంచుకుని నిర్మించిన చెరువు ప్రస్తుతం పెరిగిన జనాభాకు సరిపోవడం లేదని, పెద్ద చెరువు నిర్మించి గ్రామానికి తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కోరినట్లు వెల్లడించారు. అదేవిధంగా గ్రామంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించాలని, రైతులకు సాగునీరు అందేలా ప్రాజెక్టు నుంచి చిన్న తూము ఏర్పాటు చేయాలని, గ్రామంలోని అన్ని వీధుల్లో సీసీ రోడ్లు నిర్మించి మౌలిక వసతులు మెరుగుపరచాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. ఆ సమయంలో నారా లోకేష్ సానుకూలంగా స్పందించి, అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్ద తుంబలం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, శ్రీరామాలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి దేవాలయ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారని గ్రామస్తులు గుర్తు చేశారు. ఇప్పుడు ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసి పెద్ద తుంబలం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, శ్రీరామాలయం కమిటీ సభ్యులు, విహెచ్ఎస్ కార్యకర్తలు కొండాపురం నర్సిరెడ్డి, కొండాపురం శ్రీనివాసులు, నరసప్ప, ఈరన్న, వీరేష్, మదలాపూర్ మయ్యప్ప, నడిపి నరసయ్య, కృష్ణమూర్తి గౌడ్, కృష్ణయ్య శెట్టి తదితరులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. చివరగా భారత్ మాతాకీ జై అంటూ తమ విజ్ఞప్తిని ముగించారు

## నేడు గురుపౌర్ణమి వేడుకలు



యాడికి, జులై 28 (అనంత ప్రభ)
యాడికిలోని శ్రీ సాయిబాబా ఆలయంలో నేడు గురుపౌర్ణమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, అర్చనలు, సాయిబాబా నామస్మరణ, భజన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతాయని, అనంతరం మహా మంగళహారతి నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గురుపౌర్ణమి మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సాయిబాబా ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు

## లోకేష్ పర్యటనకు సర్వం సిద్ధం

### కార్యకర్తల సమావేశ ఏర్పాట్లను పరిశీలించిన టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ



ఆదోని, జూలై 28 (అనంత ప్రభ)
రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం ఆదోనిలో నిర్వహించనున్న పర్యటన, కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేసేందుకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నాయి. కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరుకానుండటంతో అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయడంపై పార్టీ నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ మంగళవారం సభా ప్రాంగణాన్ని సందర్శించి ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. వేదిక నిర్మాణం, సభా ప్రాంగణం, కార్యకర్తల కోసం కూర్చునే ఏర్పాట్లు, తాగునీటి సౌకర్యం, పారిశుధ్యం, విద్యుత్ సదుపాయాలు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు, నాయకుల రాకపోకల ఏర్పాట్లపై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. సభకు హాజరయ్యే ప్రతి కార్యకర్తకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, ప్రతి విభాగం సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ, గ్రామ స్థాయి నాయకులు సమిష్టిగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, సభా ప్రాంగణంలో క్రమశిక్షణ పాటించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ పర్యటనతో పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నెలకొంటుందని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు ఈ సమావేశం దోహదపడుతుందని తెలిపారు. పార్టీ బలోపేతంతో పాటు కార్యకర్తలకు భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేసే సమావేశంగా ఇది నిలుస్తుందని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల, పట్టణ, గ్రామ కమిటీల ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, భాస్కర్ రెడ్డి, సౌదీ రావుఫ్, రామచంద్ర, గోపాల్ రెడ్డి, ఓంకార్, మాజీ ఎంపీపీ మురళి, రామస్వామి, వడ్డేమాన్ గోపాల్, దేవేంద్ర, మహాదేవ, కుప్పగల హనుమంతు, రాజశేఖర్, లక్ష్మీనారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల ఇన్‌చార్జిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇంటర్మీడియట్ గురువు సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిసిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చిక్కం జానయ్య



మంత్రాలయం, జూలై 28 (అనంత ప్రభ)
నంద్యాల జిల్లా జూపాడుబంగ్లా మండలంలోని జూపాడుబంగ్లా గ్రామంలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణను జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ నేడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ, 2003--2005 విద్యా సంవత్సరాల్లో సి. బేళగల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఇంటర్మీడియట్ స్థాయిలో తమకు గణితశాస్త్రం బోధించిన సత్యనారాయణ సార్ ప్రస్తుతం జూపాడుబంగ్లా అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా సేవలందించడం తమకు ఎంతో గర్వకారణమని అన్నారు. గురువుగా ఆయన చూపిన క్రమశిక్షణ, అంకితభావం, విద్యార్థుల పట్ల ఉన్న నిబద్ధత తమ జీవిత ప్రగతికి ఎంతో దోహదపడిందని కొనియాడారు. ఎన్నో సంవత్సరాల తర్వాత తమ గురువును ప్రత్యక్షంగా కలుసుకుని ఆశీర్వాదాలు తీసుకోవడం ఆనందదాయకమైన సందర్భంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ శ్రీనివాసులు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సలహాదారుడు అంజినయ్య, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జి మాదాసుల రాజబాబు, జూపాడుబంగ్లా మండల అధ్యక్షుడు కాశపోగు లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు

## చెన్నంపల్లి లో రెచ్చిపోతున్న నాగమ్మ అండ్ గ్యాంగ్




అనంతపురం, జులై 28 (అనంతప్రభ)
కంబదూరు మండలం చెన్నంపల్లి గ్రామంలో తమ కుటుంబాన్ని నాశనం చేయడంతో పాటు, మరిన్ని కుటుంబాలను నాశనం చేసేందుకు గ్రామానికి చెందిన నాగమ్మ అండ్ గ్యాంగ్ అరాచకాలు చేస్తున్నారని గ్రామానికి చెందిన హెచ్.గణేష్ ఆందోళన వ్యక్తం చేశారు. వెట్టి ఉద్యోగం కోసం తన అన్నను నాగమ్మ కుటుంబ సభ్యులు అతి కిరాతకంగా చంపారని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా తనను కూడా చంపేందుకు ఆ కుటుంబం, వారి అనుచరులు ప్రయత్నిస్తున్నారని తక్షణం విచారణ జరిపి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.. జాతీయ మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. తమ కుటుంబానికి చెందిన మహిళ అయినప్పటికీ మా కుటుంబాన్ని అన్ని విధాల వేధింపులకు గురిచేస్తోందని చెప్పారు. తమ ఉమ్మడి కుటుంబానికి చెందిన 163/2బి సర్వే నంబర్లోని ఏడు ఎకరాల భూమిని నాగమ్మ తన కుటుంబ సభ్యులపై అక్రమంగా పట్టాదారు పాసుపుస్తకాలు చేయించుకుందన్నారు. ఇది చేసిన తమ కుటుంబం గతంలోని ఎమ్మార్వో ఫిర్యాదు చేయడంతో వాటిని రద్దు చేశారన్నారు. తన తండ్రిని కూడా క్షుద్ర పూజలు చేసి చంపడం జరిగిందని ఆరోపించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో పెద్దమనిషిగా ఉన్న తన తండ్రి ఎదుగుదలను చూసి ఓర్వలేక నాగమ్మ ఈ దారుణానికి పాల్పడిందని తెలిపారు. సంబంధించిన నౌకరీ ఉద్యోగాన్ని కూడా తొలగింపజేసి తన కుమారుడికి అక్రమంగా ఇప్పించుకున్నారని అన్నారు.

నాగమ్మ ప్రస్తుతం వీఆర్ఏగా పనిచేస్తున్నారని తెలిపారు.. మిగులు భూములు ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకొని పట్టాలు ఇచ్చి వారికి భూములు చూపించకుండా కోట్ల రూపాయలు అక్రమంగా ఆమె సంపాదించారని గణేష్ ఆరోపించారు. కొంతమంది తలారి సామాజిక వర్గానికి చెందిన వారిని అడ్డం పెట్టుకొని దౌర్జన్యాలకు నాగమ్మ పాల్పడుతోందని అన్నారు. ఆమె ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నిస్తున్న తమ కుటుంబాన్ని దెబ్బతీయడానికి తమ ఇంట్లోనే ఆడవారిని హనీట్రాప్ లో ఇరికించి తమ కుటుంబాన్ని చిన్నా భిన్నం చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు వారిని తాగుడుకు బానిసలుగా చేసి, వారు మాట వినకపోతే ఆ కుటుంబాలపై అక్రమ కేసులు బనాయించి నాగమ్మ ఇబ్బందులకు గురిచేస్తోందని తెలిపారు. అక్రమంగా సంపాదించిన సొమ్ముతో చెన్నంపల్లిలో నాగమ్మ విలాసంతమైన భవనం నిర్మించుకందన్నారు. ఆమె తన సభ్యులకు ఒక్కొక్కరికి ఐదు ఎకరాల చొప్పున అక్రమంగా పట్టాలు ఇప్పించడమే కాకుండా ఇల్లు కూడా నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు.

గ్రామంలోని కుంటి మేకల బొమ్మయ్య అనే వ్యక్తి నిరంతరం ఎస్సీ కాలనీలో తిరుగుతూ మహిళలను బలవంతం చేస్తున్నాడని, ఎదురు తిరిగితే నాగమ్మ, అతని కొడుకు వెట్టి ఉద్యోగం చేస్తున్న నాగేంద్ర వద్దకు తీసుకెళ్లి దళిత ఆడబిడ్డలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన కుటుంబానికి జరిగిన అన్యాయం కోసం తాను పోరాడుతుంటే తనపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని గణేష్ వాపోయాడు. ఈ నేపథ్యంలోనే ఆందోళనకు గురై మనోవేదనతో తన తల్లి మరణించడం జరిగిందన్నారు. నాగమ్మ కు సుమారు 27 మంది గ్యాంగ్ అనుకూలంగా ఉందని, ఆమె చేసే దౌర్జన్యాలు, అరాచకాలకు వారు వత్తాసు పలుకుతున్నారని అన్నారు. గ్రామంలో నాగమ్మ చేస్తున్న దురాగతాలపై సమగ్ర విచారణ జరిపి ఆడబిడ్డలను మానసిక ఇబ్బందికి గురి చేస్తూ, తన కుటుంబాన్ని నాశనం చేసేందుకు తనను అంతం చేసేందుకు ప్రయత్నిస్తున్న వారందరిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించి మరెవరికి అన్యాయం జరగకుండా చూడాలని హెచ్. గణేష్ మానవ హక్కుల కమిషన్ కు చేసిన ఫిర్యాదులో కోరారు

## ఉండబండ జూద కేంద్రంపై ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు



ఉరవకొండ జులై 28 (అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గం విడపనకల్లు మండలం పరిధిలో ఉండబండ గ్రామంలో వీరభద్ర స్వామి దేవాలయం సమీపంలోని కాలువ గట్టుపై సాక్షాత్తు శ్రీ వీరభద్ర స్వామి ఎదుటనే పేకాట నిర్వహిస్తు పబ్బు వాతావరణం నెలకొన్న బాగోతం అక్కడ స్థానికులను ఎవరు అడిగిన చెప్తారు. కాగా మరికొందరైతే మనకెందుకు వచ్చిన సమస్య అన్నట్టుగా చూసి చూడనట్లు వెళ్ళిపోతున్నారన్న వదంతులు బలంగా వినపడుతున్నాయి. దాంతో పేకాటను నిలవరించాలని భీష్మించిన గ్రామస్తులు కొందరు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్కు ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఉండబండ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి , ఇదే ప్రాంతంలో పేకాట నిర్వహణ నిషేధ పర్యవేక్షణ అధికారి పేకాట నిర్వాహకులతో జతకట్టి ఇక్కడ పేకాట శిబిరాన్ని నిర్వహిస్తున్నారన్న వదంతులు వెళ్ళువెత్తుతున్నాయి. పేకాట ఆడటానికి కర్ణాటక, తాడిపత్రి, కళ్యాణదుర్గం హిందూపురం, ప్రొద్దుటూరు ప్రాంతాల నుంచి జూదం ఆడడానికి బారులు తీరుతున్నారని బహిరంగంగా ఒకరికి ఒకరు చర్చించుకుంటున్నట్టు సమాచారం, కాగా పేకాటరాళ్లు రాత్రి 10 గంటలకు మొదలు పెడితే పేకాట తెల్లవారుజామున 4 గంటల వరకు జరుగుతుందని రాత్రిపూట వాహనాలు భారీగా చేయడం వల్ల గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారని పేకాట ఆడే కి వచ్చేవాళ్లు తమ వాహనాలను వీరభద్ర స్వామి గుడి వద్ద నిలపడంతో భక్తులకు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని స్థానికులు వాపోతున్నారు. పేకాట ఆడేవారు డబ్బు పోగొట్టుకుంటే తక్షణమే అప్పు గా చెల్లించేందుకు ఫైనాన్సర్లు సిద్ధంగా ఉంటారని చెబుతూ ముగ్గురి పేర్లు చిరునామా మొబైల్ నెంబర్లను ఎస్ టి ఎస్ సి కమిషన్ కి తెలిపినట్లు సమాచారం, పేకాటరాయలకు ఫైనాన్సర్లు పేకాట శిబిరం దగ్గర అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారన్న వదంతులు వెల్లువెత్తుతున్నాయి. పేకాట ఆడడం మంచిదికాదని ఎవరైనా అడ్డు చెబితే భౌతిక దాడులకు కూడా దిగుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. డబ్బు పోగొట్టుకున్న వారిలో ఎస్సీ ఎస్టీలు ఉండడంతో ఆ వర్గం నేతలు ఈ సమస్యను ఎస్సీ, ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తోంది. ఈ ఫిర్యాదు పై ఎటువంటి చర్యలకు ఉపక్రమిస్తారో వేసి చూడాలి. ( మరింత సమాచారం రేపటి కథనంలో)

## ఘనంగా గురు పౌర్ణమి వేడుక





- గురు పౌర్ణమికి ముస్తాబైన శ్రీ సాయినాథ ఆలయం
- భక్తి గీతాలు, కళా నృత్యాలతో అలరించిన భక్తులు
- శ్రీ సాయిబాబా నామ స్మరణతో మారు మ్రోగిన పురవీధులు
- మానవ స్వరూపాన్ని భక్తి మార్గం వైపు నడిపిస్తున్న ఆలయ ట్రస్ట్ చైర్మన్ రజిత

కూడేరు, జూలై 28 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని ఆధ్యాత్మిక దైవంగా భక్తుల కోరికల చేర్చే కొంగుబంగారంగా వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాన్ని ఆలయ ట్రస్ట్ చైర్మన్ రజిత రెడ్డి గురు పౌర్ణమి కి వేడుకకు ఆలయాన్ని అత్యంత వైభవంగా ముస్తాబ్ చేశారు. ప్రతి ఏటా విశిష్టమైన గురు పౌర్ణమి వేడుకను ఆలయ ట్రస్ట్ చైర్మన్ భక్తిశ్రద్ధలతో మానవ స్వరూపాన్ని దైవం వైపు నడిపిస్తూ ఆలయానికి తనదైన శైలిలో షిరిడి సాయి బాబాకు గురు సేవలను అందిస్తు షిరిడి సాయిబాబా మందిరాన్ని భక్తుల ఆధ్యాత్మిక దైవ నిలయంగా తీర్చిదిద్దారు. ఈ గురు పౌర్ణమి ని పురస్కరించుకొని ఆలయ ట్రస్ట్ చైర్మన్ రజిత రెడ్డి సోమవారం రోజున రాత్రి 7 గంటల కు స్వామివారికి విశేష పూజ కార్యక్రమాలతో శ్రీ షిరిడి సాయిబాబాను వివిధ పూజ పుష్పాలతో అలంకరించిన అనంతరం గురు పౌర్ణమి సందర్భంగా రథోత్సవంలో శ్రీ షిరిడి సాయిబాబా ఆసీనులై భక్తులకు దర్శనమివ్వగా భక్తులు భక్తి గీతాల నడుమ కళా నృత్యాలను ప్రదర్శిస్తూ భజన కార్యక్రమాలతో శ్రీ షిరిడి సాయిబాబాను భక్తిశ్రద్ధలతో పురవీధుల గుండా మంగళ వాయిద్యాలతో ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజల ఆస్తిని ప్రజలకే అప్పగించాలి--సాయి ప్రసాద్ రెడ్డి సమాధానం చెప్పాలి: ఉమ్మి సలీం



ఆదోని, జూలై 28 (అనంత ప్రభ)
ఆదోనిలో ప్రజల ఆస్తిగా ఉన్న స్థలాన్ని గతంలో వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంగా ఉపయోగించారనే ఆరోపణల నేపథ్యంలో, ఆ అంశంపై మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మి సలీం డిమాండ్ చేశారు. అధికారం కోల్పోయిన అనంతరం పార్టీ బోర్డును మాత్రమే తొలగించి కార్యాలయాన్ని యథాతథంగా కొనసాగించడం అనేక అనుమానాలకు తావిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆస్తిగా ఉన్న స్థలాన్ని ఏ రాజకీయ పార్టీ కార్యాలయంగా వినియోగించడం సమంజసం కాదని, ఒకవేళ సంబంధిత స్థలం నిజంగా ప్రభుత్వ లేదా ప్రజల ఆస్తి అయితే దానిని వెంటనే ప్రజలకే అప్పగించాల్సిన బాధ్యత సంబంధిత వ్యక్తులపై ఉందని ఉమ్మి సలీం స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డిపైనే ఉందన్నారు. ఈ వ్యవహారంలో తాము న్యాయస్థానాలను, కోర్టుల తీర్పులను పూర్తిగా గౌరవిస్తామని ఉమ్మి సలీం తెలిపారు. ఇది రాజకీయ కక్షతో సాగిస్తున్న పోరాటం కాదని, ప్రజల హక్కులు, ప్రజల ఆస్తుల పరిరక్షణ, భావితరాల ప్రయోజనాల కోసం జరుగుతున్న ప్రజా పోరాటమని మీడియా సమావేశంలో పేర్కొన్నారు. సంబంధిత స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలు, యాజమాన్య హక్కులు, వినియోగానికి సంబంధించిన వాస్తవాలను మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ప్రజల ముందుకు వచ్చి వెల్లడించాలని ఉమ్మి సలీం కోరారు. ప్రజల ఆస్తుల విషయంలో పారదర్శకత ఉండాల్సిన అవసరం ఉందని, ప్రజలకు సమాధానం చెప్పడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని ఆయన అన్నారు.

## పెద్ద తుంబలం తాగునీటి సమస్యకు చెక్.. కూటమి నాయకుల సొంత నిధులతో అభివృద్ధి పనులు



ఆదోని, జులై 28 (అనంత ప్రభ)
పెద్ద తుంబలం, ఎన్నో ఏళ్లుగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పెద్ద తుంబలం గ్రామ ప్రజలకు కూటమి నాయకులు ఊరటనిచ్చారు. గ్రామంలో తాగునీటి సరఫరా మెరుగుపడేలా తమ సొంత నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశారు. గ్రామంలోని తాగునీటి ట్యాంకులను పూర్తిగా శుభ్రం చేయించడంతో పాటు సంపు పరిసరాల్లో పెరిగిన కంప చెట్లను తొలగించి నీటి ప్రవాహానికి ఉన్న అడ్డంకులను తొలగించారు. పగిలిపోయిన పైప్‌లైన్లకు మరమ్మతులు చేపట్టి, దెబ్బతిన్న విద్యుత్ వైరింగ్‌ను తొలగించి కొత్త వైరింగ్ ఏర్పాటు చేశారు. అలాగే ఎల్ఎల్‌సీ కాల్వ ద్వారా సంపులోకి నీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవడంతో గ్రామంలో తాగునీటి సమస్యకు గణనీయమైన పరిష్కారం లభించింది. ఈ సందర్భంగా టీడీపీ నాయకుడు షరీఫ్, నర్సిరెడ్డి శ్రీనివాసులు, జనసేన నాయకులు ఖాదర్ భాషా, కాసిం వలి తాత మాట్లాడుతూ గతంలో గ్రామ ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. గ్రామంలో ఇకపై తాగునీటి కొరత లేకుండా అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని, భవిష్యత్తులో కూడా గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు షరీఫ్, షేక్ అహ్మద్, జహీరుద్దీన్, నర్సిరెడ్డి శ్రీనివాసులు, జనసేన నాయకుడు ఖాదర్ భాషా, బీజేపీ నాయకులు శంకరయ్య, ఈరన్న, వీరేష్, హుసేని, కాసిం వలి తాత, గ్రామ పెద్దలు, కూటమి కార్యకర్తలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మొక్క నాటితేనే భావితరాలకు భద్రమైన భవిష్యత్

### --పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: జిల్లా న్యాయమూర్తి ఎ.వి.ఎస్. శ్రీవల్లి



ఆదోని, జూలై 28 (అనంత ప్రభ)
పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, మహిళలు కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషించాలని జిల్లా న్యాయమూర్తి ఎ.వి.ఎస్. శ్రీవల్లి అన్నారు. ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ కాలనీలోని హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన మహిళా సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొంటూ, పోషకాహారం, క్రమమైన వ్యాయామం ప్రతి మహిళ జీవితంలో భాగం కావాలని సూచించారు. శారీరక, మానసిక దృఢత్వంతోనే కుటుంబ, సామాజిక సమస్యలను ధైర్యంగా ఎదుర్కోగలమని వివరించారు. పిల్లల పెంపకంలో ఆడ, మగ అనే తేడా చూపకుండా సమాన అవకాశాలు కల్పించాలని, బాలికలకు నాణ్యమైన విద్య అందించి స్వయం సమర్థులుగా తీర్చిదిద్దాలని కోరారు. బాల్య వివాహాలు చట్టవిరుద్ధమే కాకుండా బాలికల భవిష్యత్తును దెబ్బతీస్తాయని హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పరిశుభ్రమైన పరిసరాలే మంచి ఆరోగ్యానికి, భావితరాల సురక్షిత భవిష్యత్తుకు పునాది అని పేర్కొన్నారు. సంపద కంటే ఆరోగ్యం గొప్పదని, ప్రతి కుటుంబం పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోర్టు న్యాయ సహాయకురాలు మేరీ, మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ, మధుసూదన శర్మ, పరుశురాం, చరణ్, శ్రీనివాస, వీరేష్, ఫాతిమా, చంద్రకళ, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.
ఈ వెడ్డింగ్ ఆంధ్రనాడు, వార్త, ప్రజాశక్తి వంటి పత్రికల్లో హైలెట్‌గా కనిపించే విధంగా ఉంటుంది.







## డస్ట్ అలర్జీ ఉందా.. ఇంటిని ఇలా క్లీన్ చేయండి..

అలర్జీ.. చాలా సమస్యలకి ఈ చిన్న సమస్య కారణం. దీని వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి. ఇంట్లోని చిన్న దుమ్ము వల్ల ఈ సమస్య ఎక్కువగా వస్తుంది. అలాంటప్పుడు ప్రతి మూలని చక్కగా క్లీన్ చేయడం అనేది చాలా ముఖ్యం. కానీ, మనం అలా చేయలేం. ఎలా క్లీన్ చేయాలో తెలియదు. అలాంటివారికి ఓ అవగాహన కోసమే ఈ టిప్స్.

### ఇంట్లోని క్రిములే కారణం..

ఆస్తమా, ఇతర బ్రీథింగ్ ప్రాబ్లమ్స్ రావడానికి ఇంట్లోని దుమ్ము కారకాలు ముఖ్య కారణం. వీటిని తొలగిస్తే చాలా వరకూ సమస్యలు దూరమవుతాయి. అందుకే ఎప్పటికప్పుడు ఇంటిని క్లీన్ చేస్తుండాలి. ఎంత క్లీన్ చేసినా, చేసే టైమ్‌లో, చేశాక కూడా కొన్ని క్రిముల వల్ల చాలా సమస్యలు వస్తాయి. అలాంటి వారు కొన్ని టిప్స్ పాటించడం మంచిది.

### మాస్క్..

ఇల్లు క్లీన్ చేసేటప్పుడు మాస్క్ వాడాలి. ముఖ్యంగా అలర్జీ వంటి సమస్యలు ఉన్నవారు డిస్పోజబుల్, ఉతికిన మాస్క్‌లను వాడండి. ఇవి కూడా స్కిన్ ఫ్రెండ్లీగా ఉండాలి. చర్మానికి ఇబ్బంది పెట్టకుండాలి. కాటన్ మాస్క్‌లు వాడండి.

### క్లీన్ చేశాక..

చాలా మంది మైక్రోఫైబర్ క్లాత్స్, కాటన్ టవల్స్‌తో ఇంటిని క్లీన్ చేస్తుంటారు. వీటితో క్లీన్ చేశాక చక్కగా వాటిని నీటితో ఉతకడం మంచిది. మాప్స్ హెడ్స్ క్లీన్ చేయాలి. ఎప్పటికప్పుడు మాప్ హెడ్స్ క్లీన్ చేయడం మంచిది.

### డిస్పోజబుల్ మంచివి..

సింథటిక్ డస్టింగ్ వైప్స్ వంటి వాటికి దుమ్ము త్వరగా ఆకర్షిస్తాయి. అందుకే వీటిని వాడాక మళ్ళీ వాడకపోవడమే మంచిది. ఇవి తక్కువ ధరకే లభించడమే కాకుండా క్రిములని కూడా



దూరం చేస్తాయి. కాబట్టి వీటిని వాడడం చాలా మంచిది.

### క్లీనర్స్..

చాలా మంది క్లీనింగ్ కోసం డిటర్జెంట్స్, స్టెయిన్ రిమూవల్ ప్రోడక్ట్స్ తీసుకుంటారు. అయితే, వాటిని వాడే ముందు లేబుల్స్ చేయడం మంచిది. ఇవి కూడా సువాసన లేనివి ప్లేన్‌వి తీసుకోవడం మంచిది. వైట్ వెనిగర్, బేకింగ్ సోడాతో కూడా క్లీన్ చేయొచ్చు. వీటిలో చక్కగా నిమ్మరసం కలిపి క్లీన్ చేయండి.

### వారానికి ఓసారి దుప్పట్లు..

చాలా మంది పడక బట్టల్ని అంతగా పట్టించుకోరు. కానీ, ఎక్కువగా అలర్జీ కారక క్రిములు వీటిపైనే ఉంటాయి. కాబట్టి, వీటిని కచ్చితంగా వారానికి ఓసారైనా క్లీన్ చేయాలి. క్లీన్ చేశాక కచ్చితంగా ఎండలో ఆరబెట్టాలి.

## కళ్లు బాగా కనిపించాలంటే.. ఇవి కచ్చితంగా తినాలి..!



మన శరీరంలోని జ్ఞానేంద్రియాల్లో అతి ముఖ్యమైనవి కళ్లు. కళ్లు సరిగ్గా పనిచేయకపోతే.. ఏ పని సరిగ్గా చేయలేం. చదవడానికి, రాయడానికి, సాధారణ పనులు చేయడానికీ కష్టంగా మారుతుంది. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులు, కాలుష్యం, ఆహారపు అలవాట్లు, లైఫ్‌స్టైల్, మొబైల్ ఫోన్ల వాడకం కారణంగా.. దృష్టి సమస్యలతో భాదపడేవారి సంఖ్య రోజురోజుకూ ఎక్కువవుతోంది. దృష్టి సమస్యలతో బాధపడేవారు, కంటి చూపును రక్షించుకోవాలనుకునేవారు.. వారి డైట్ ఏ పోషకాలు చేర్చుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం

### లుటిన్, జియాక్సంతిన్..

లుటిన్, జియాక్సంతిన్ మన కంటిలో ఉండే.. కెరోటినాయిడ్లు. ఇవి సూర్యరశ్మి నుంచి కంటిని రక్షిస్తాయి. ఇవి లైట్ ఫిల్టర్‌గా పనిచేస్తాయి, యూవీ కిరణాల వల్ల కంటి కణజాలాలు దెబ్బతినకుండా కాపాడతాయి. అరోగ్యకరమైన కంటి కణాలకు హాని చేసే ఫ్రీ రాడికల్స్, అన్‌స్టేబుల్ మాలిక్యూల్స్ నుంచి జియాక్సంతిన్ రక్షిస్తుంది. లుటిన్ జియాక్సంతిన్ పొందడానికి.. మీ డైట్‌లో ముదరు ఆకుపచ్చ కూరలు, గుడ్లు, పసుపు, ఆరెంజ్ రంగు పండ్లు, బ్రోకలీ, మొక్కజొన్న, బఠానీ, కాలే వంటి ఆహార పదార్థాలు తీసుకోండి.
విటమిన్ సి ని ఆస్కార్బిక్ యాసిడ్ అని కూడా అంటారు. విటమిన్ సి ఆక్సిజన్ తీసుకోవడం, కంటి లోపల ఆక్సిజన్ తక్కువ స్థాయిని నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. లెన్స్, విట్రస్‌లో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి, కంటి శుక్లాలం ప్రమాదాన్ని తగ్గించడానికి విటమిన్ సి సహాయపడుతుంది. విటిమిన్ సి అధికంగా ఉండే... కివి, క్యాప్సికమ్, టమాటా, బ్రోకలీ, పాలకూర, జామ కాయ, సిట్రస్ పండ్లు, ద్రాక్ష పండ్లు మీ ఆహారంలో చేర్చుకోండి.

# టాలీవుడ్ డైరెక్టర్‌తో డేటింగ్ రూమర్స్? ఆ హీరోతో రిలేషన్‌లో ఉన్నానంటూ హీరోయిన్ ట్విస్ట్!





చిత్ర పరిశ్రమలో బ్యాచిలర్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తున్న నటీనటులంతా ఒక్కొక్కరిగా మ్యారేజ్ లైఫ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నా. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు ఈ ట్రెండ్ కొనసాగుతోంది. ఎప్పటి నుంచో ప్రేమాయణం సాగిస్తున్న అమ్మాయిలంతా తమ పార్ట్‌నర్స్, కాబోయే భర్తలను పరిచయం చేస్తున్నారు. తాజాగా ఈ లిస్ట్‌లోకి తమిళ నటి బ్రిగిదా సాగా ఎంట్రీ ఇచ్చారు. ఈ వివరాల్లోకి వెళితే..

తమిళనాడుకు చెందిన బ్రిగిదా సాగా.. తొలుత ఆహా కళ్యాణం అనే తమిళ సీరియల్‌లో పవి టీచర్‌గా బాగా ఫేమస్ అయ్యారు. ఈ పాపులారిటీతో సినీరంగం నుంచి ఆమెకు అవకాశాలు వచ్చాయి. 2019లో అయోగ్య అనే సినిమాతో వెండితెర మీదకి అడుగుపెట్టారు బ్రిగిదా. ఆ తర్వాత వర్మా, మాస్టర్ సినిమాలలో నటించారు. వెళన్, ఇరవిన్ నిజాల్, గరుగన్, కొజిపణ్ణై చెల్లాదురై, మార్గాన్, ఇడ్లీ కడాయ్, హాట్ స్పాట్ సినిమాలతో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. సింధూరం, పెదకాపు పార్ట్ 1 సినిమాలతో తెలుగు వారిని కూడా ఆకట్టుకున్నారు.

అందరు హీరోయిన్ల మాదిరిగానే బ్రిగిదాపైనా పలు రూమర్స్ వచ్చాయి. ప్రధానంగా తెలుగు డైరెక్టర్, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు ఫేమ్ శ్రీకాంత్ అడ్డాలతో బ్రిగిదా రిలేష‌న్‌లో ఉన్నారంటూ అప్పట్లో వార్తలు వైరల్ అయ్యాయి. తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో వీరి వ్యవహారం చర్చనీయాంశమైంది. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో తెరకెక్కిన పెదకాపు సినిమాలో బ్రిగిదా సాగా నటించారు. ఈ సమయంలో వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి ఇద్దరూ రిలేషన్‌లో ఉన్నట్లు గాసిప్స్ వైరల్ అయ్యాయి. అయితే ఇద్దరిలో ఎవరూ దీనిపై స్పందించలేదు.

కానీ తమిళ దర్శకుడు, నటుడు పార్థిబన్ అప్పట్లోనే బ్రిగిదా- శ్రీకాంత్ అడ్డాల వ్యవహారంపై ఘాటు వ్యాఖ్యలు చేస్తూ మీడియాపై మండిపడ్డారు. ఇదంతా ఒట్టిదేనని, వీరిద్దరి మధ్య ఎలాంటి బంధం లేదని తేల్చేశారు. శ్రీకాంత్ సతీమణి రాగసుధను తానే కోలీవుడ్‌కి పరిచయం చేశానని, ఇలాంటి వాటిని ఆమె అస్సలు పట్టించుకోదేదని పార్థిబన్ తేల్చేశారు. దాంతో శ్రీకాంత్ అడ్డాల- బ్రిగిదాల రిలేషన్ వార్తలకు చెక్ పడింది. ఇద్దరూ ఎవరి సినిమాలతో వారు బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో బ్రిగిదా సాగా సైలెంట్‌గా షాకిచ్చారు. తాను ఒకరితో రిలేషన్‌లో ఉంటున్నానని, ప్రియుడితో ఉన్న ఫోటోను షేర్ చేశారు.

తమిళ నటుడు, యువ హీరో అనంత్ రామ్‌తో తాను రిలేషన్‌లో ఉన్నట్లు తాజాగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించారు బ్రిగిదా. నా చిన్నప్పుడు అందమైన ప్రేమకథలు కేవలం సినిమాలలో ఉంటాయేమో అనుకునే దానిని, కానీ జీవితం నా కోసం అద్భుతమైన, అందమైన కథ రాసింది. నా ఫిలిం జర్నీలో నా లాంటి అభిరుచులు, కలలు ఉన్న అనంత్ నాకు తారసపడ్డాడు. స్నేహంతో మొదలైన మా బంధం ఇప్పుడు ప్రేమ వరకు వచ్చింది. అంతేకాదు.. మేమిద్దరం ఐ లవ్ యూ అని చెప్పుకుని వదిలేసే రకం కాదంటూ బ్రిగిదా రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతుండగా.. సినీ ప్రముఖులు, అభిమానులు, సన్నిహితులు బ్రిగిదా- అనంత్ రామ్ జోడీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. త్వరలోనే గుడ్ న్యూస్ చెప్పాలంటూ ఆకాంక్షిస్తున్నారు. అనంత్ రామ్ కూడా చిన్నా చితకా సినిమాలలో ఇప్పుడిప్పుడే నిలదొక్కుకునే యత్నాల్లో ఉన్నాడు.

సినిమా

# హైదరాబాద్‌లో సల్మాన్ ఖాన్ సందడి.. నయనతార ఎంట్రీతో పెరిగిన అంచనాలు!




బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్ 'హంజ63' షూటింగ్ ఈ వారమే హైదరాబాద్‌లో మొదలు కానుంది. ఈ భారీ షెడ్యూల్ కోసం దర్శకుడు వంశీ పైడిపల్లి ఇప్పటికే నగరంలోని కీలక లొకేషన్లను ఫైనలైజ్ చేశారు. సల్మాన్ రాక కోసం ఇక్కడి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బాలీవుడ్, టాలీవుడ్ కలయికలో వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తమ నగరంలోనే ఇంత పెద్ద సినిమా షూటింగ్ జరుగుతుండటంతో స్థానిక సినీ ప్రియులు ఖుషీ అవుతున్నారు. షూటింగ్ షెడ్యూల్‌ను పక్కాగా ప్లాన్ చేసిన చిత్ర యూనిట్, ఈ వారాంతంలో పనులన్నీ పూర్తి చేసింది. ఈ సినిమా కోసం లేడీ సూపర్ స్టార్ నయనతార తన బిజీ కాల్ షీట్ నుంచి ప్రత్యేకంగా డేట్స్ కేటాయించారు. ఆమె రాకతో ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు మరింత స్టార్ వాల్యూ పెరిగింది. షూటింగ్ స్పాట్స్ దగ్గర ఫ్యాన్స్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ పోలీసులు కూడా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. హీరోయిన్ డేట్స్ విషయంలో ఉన్న సస్పెన్స్‌కు ఈ అప్‌డేట్‌తో తెరపడింది.

నగరంలోని ఐకానిక్ లొకేషన్లతో పాటు ప్రైవేట్ స్టూడియోల్లో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరించనున్నారు. దాదాపు మూడు వారాల పాటు ఈ షెడ్యూల్ కొనసాగనుంది. సల్మాన్ ఖాన్ లుక్ లీక్ అవ్వకుండా చిత్ర యూనిట్ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటోంది. సినిమా ఫస్ట్ హాఫ్‌కు ఈ షెడ్యూల్ వెన్నెముక లాంటిదని తెలుస్తోంది. ఇప్పటికే స్టంట్ కోఆర్డినేటర్లు, నటీనటులు హైదరాబాద్ చేరుకుని రిహార్సల్స్ మొదలుపెట్టేశారు. షూటింగ్ కోసం సిద్ధమైన నయనతార సల్మాన్ గ్లోబల్ స్టార్‌డమ్, వంశీ పైడిపల్లి మేకింగ్ స్టైల్ కలిసి ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి. సౌత్ ఇండియన్ నేటివిటీ మిస్ అవ్వకుండా మేకర్స్ ప్రతి ఫ్రేమ్‌ను జాగ్రత్తగా డిజైన్ చేస్తున్నారు. సల్మాన్-నయనతార జోడీ మధ్య కెమిస్ట్రీ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఈ కాంబినేషన్ సౌత్ మార్కెట్‌లో సినిమాకు భారీ ఓపెనింగ్స్ తెచ్చిపెడుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. నయనతార ఈ ప్రాజెక్ట్‌లో ఉండటం దక్షిణాది రాష్ట్రాల్లో సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. లోకల్ టెక్నీషియన్లతో సందడి సినిమాకు పక్కా రీజినల్ ఫ్లేవర్ తీసుకురావడానికి చాలా మంది తెలుగు టెక్నీషియన్లు ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు. వంశీ పైడిపల్లి ఈ చిత్రాన్ని అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో విజువల్ వండర్‌గా తీర్చిదిద్దుతున్నారు. స్థానిక టాలెంట్‌ను ప్రోత్సహించడం ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత.

# ఆల్ఫా బాక్సాఫీస్ రేస్ ప్రారంభం.. అడ్వాన్స్ బుకింగ్ రెస్పాన్స్ ఎలా ఉందంటే?




బాలీవుడ్ యువ హీరోయిన్లు ఆలియా భట్, శర్వరీ వాఘ్ తమ కొత్త సినిమా 'ఆల్ఫా'తో బాక్సాఫీస్ వద్ద యాక్షన్ మోత మోగించడానికి సిద్ధమయ్యారు. జూన్ 26, 27 తేదీల్లో విడుదలైన కొత్త ప్రోమోలు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. జులై 3న విడుదల కానున్న ఈ సినిమా కోసం దేశవ్యాప్తంగా సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో వస్తున్న ఈ చిత్రం ఒక సరికొత్త మలుపుగా నిలవనుంది.

ఈ సినిమాలో ఆలియా, శర్వరీ అత్యంత కఠినమైన పోరాట దృశ్యాల్లో నటించారు. ఒక సూపర్ స్పై పాత్ర కోసం ఆలియా భట్ ఎంతో కష్టపడి శిక్షణ తీసుకుంది. శర్వరీతో కలిసి ఆమె చేసే హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి. ముఖ్యంగా మహిళా ప్రధాన యాక్షన్ సినిమాలను ఇష్టపడే ఆడియన్స్‌ను ఈ చిత్రం భారీగా ఆకట్టుకోనుంది.

ఆల్ఫా అడ్వాన్స్ బుకింగ్ ట్రెండ్స్.. ఇండియా వైడ్ రిలీజ్ డీటెయిల్స్

జులై 3న థియేటర్లలో ఈ సినిమా సందడి మొదలుకానుంది. ఇప్పటికే బుక్‌మైషో, పీవీఆర్ వంటి యాప్స్‌లో అడ్వాన్స్ బుకింగ్ అలర్ట్స్ కనిపిస్తున్నాయి. ఫస్ట్ డే ఫస్ట్ షో టికెట్ల కోసం ఫ్యాన్స్ అప్పుడే పోటీ పడుతున్నారు. మెట్రో నగరాలతో పాటు టైర్-2 సిటీల్లోనూ ఈ సినిమాపై భారీ హైప్ కనిపిస్తోంది.

ఆలియా భట్ 'ఆల్ఫా' తెలుగు వెర్షన్.. ఏపీ, తెలంగాణ స్క్రీన్ అప్‌డేట్స్

తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సినిమా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. హిందీతో పాటు తెలుగు డబ్బింగ్ వెర్షన్ కూడా భారీ ఎత్తున విడుదల కానుంది. హైదరాబాద్, వైజాగ్ వంటి నగరాల్లో ఐమాక్స్ , పీఎక్స్ఎల్ వంటి ప్రీమియం స్క్రీన్లలో ఈ సినిమాను వీక్షించవచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రేక్షకులకు వరల్డ్ క్లాస్ విజువల్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ప్లాన్ చేస్తున్నారు.

ఆల్ఫా యాక్షన్ డిజైన్.. స్పై యూనివర్స్‌లో సరికొత్త ప్రయోగం

పఠాన్, టైగర్ సిరీస్ వంటి బ్లాక్ బస్టర్ సినిమాల బాటలోనే 'ఆల్ఫా' కూడా రూపొందింది. అయితే, మహిళా స్పైల కోణంలో కథను నడిపించడం ఈ సినిమా ప్రత్యేకత. భారీ బడ్జెట్, విదేశీ లొకేషన్లు, ఖరీదైన స్టంట్స్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ ఏడాది గ్లోబల్ లెవల్లో స్పై జానర్ సినిమాలకు ఈ చిత్రం కొత్త ఊపునిస్తుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఆల్ఫా ఇన్‌స్టాగ్రామ్ ప్రోమోలు.. అప్‌డేట్స్ మిస్ అవ్వకండి

మంచి సీట్లు మిస్ అవ్వకుండా ఉండాలంటే డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో టికెట్ రిమైండర్లు సెట్ చేసుకోవడం మంచిది. లేటెస్ట్ అప్‌డేట్స్, సాంగ్ రిలీజ్ వివరాలు, బిహైండ్ ది సీన్స్ వీడియోల కోసం ఆలియా భట్ అఫీషియల్ ఇన్‌స్టాగ్రామ్ పేజీని ఫాలో అవ్వండి. సినిమా రిలీజ్ కంటే ముందే ఎక్స్‌క్లూజివ్ విషయాలను తెలుసుకోవడానికి ఇది ఫ్యాన్స్‌కు మంచి అవకాశం.

# ది బాయ్ మూవీ రివ్యూ అండ్ రేటింగ్

మర్డర్ కేసులో జైలు శిక్ష అనుభవించిన మేరి లుకా (ఫర్జానా పాలథింగల్) జైలులోనే బిడ్డకు జన్మనిస్తుంది. శిక్షాకాలం పూర్తయిన తర్వాత కొడుకు వాసుదేవ్ (ఆదిశేషన్ కేఆర్)తో కలిసి బయటకు వస్తుంది. తమ ఐడెంటిటీ గురించి తెలియకుండా జాగ్రత్త పడుతూ పలు ప్రదేశాల్లో తలదాచుకొనే ప్రయత్నం చేస్తుంది. ఆ క్రమంలో ఓ వృద్ధురాలి సంరక్షణగా చేరుతుంది. అయితే తన కుటుంబానికి దూరంగా బతుకుతున్న వృద్ధురాలి కోరిక మేరకు చనిపోయిన తర్వాత ఆమె పార్థీవ దేహాన్ని తన ఇంటిలోనే పాతిపెడుతుంది. ఈ విషయం తెలుసుకొన్న కొడుకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మేరిని అరెస్ట్ చేస్తారు. ఆ సమయంలో వాసుదేవ్ స్కూల్ వెళ్లడంతో తల్లి నుంచి విడిపోతాడు

మేరీ లుకా ఏ పరిస్థితుల్లో హత్య కేసులో ఇరుక్కొన్నది? మారు పేర్లతో తల్లి కొడుకులు ఎందుకు రహస్య జీవితాన్ని కొనసాగించారు? తమ గతం గురించి కొడుకు ఎలాంటి కథలు చెప్పింది? తల్లికి కొడుకు ఎలా అండగా నిలుస్తాడు? తల్లితో విడిపోయిన తర్వాత వాసుదేవ్ పరిస్థితి ఏమిటి? వాసుదేవ్ ఎలా పెరిగాడు? తల్లిని వెతకడానికి ఎలాంటి ప్రయత్నాలు చేశాడు? తల్లి ఆచూకీ కోసం ఎవరెవర్నీ కలిశాడు? వాసుదేవ్ లైఫ్‌లో అబ్బాస్ (టొవినో థామస్) పాత్ర ఏమిటి? తల్లి, కొడుకు ఎలా కలిశారు? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ సినిమా కథ.

తల్లి, కొడుకుల రహస్య ప్రయాణం, ఐడెంటిటీ తెలియకుండా జాగ్రత్త పడటమనే అంశాలతో కథ చాలా స్లోగా సాగుతుంది. ఈ సినిమా సన్నివేశాల్లో డీటెయిలిటీ ఎక్కువ కావడంతో సినిమా కొంత డాక్యుమెంటరీ టచ్ అనిపిస్తుంది. కాకపోతే 70 ఏళ్ల వృద్ధురాలి క్యారెక్టర్ కథలోకి వచ్చిన తర్వాత కొంత ఫన్‌తో సాగడం ఫీల్‌గుడ్‌గా అనిపిస్తుంది. తల్లి, కొడుకులు విడిపోయిన తర్వాత స్టోరీలో ఎమోషన్స్, సెంటిమెంట్ అంశాలు ఎలివేట్ అయ్యేలా చిదంబరం సినిమాను తెరకెక్కించారు. టొవినో థామస్ అతిథి పాత్రలో కనిపించినప్పటికీ.. సినిమా కథకు అంతగా ఉపయోగపడేలా కనిపించదు. కాకపోతే భావోద్వేగంతో సాగే సినిమాగా ఓ హానెస్ట్ అటెంప్ట్ కనిపిస్తుంది. పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమాగా హృదయాలను టచ్ చేస్తుంది. ఈ సినిమాను కొంత ఓపికగా చూడాల్సిన పరిస్థితి ఉంటుంది.

నటీనటుల పెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. ఫర్జానా, ఆదిశేషన్ ఇద్దరు మాత్రమే సినిమాను నిలబెట్టారని చెప్పవచ్చు. వారు తమ పాత్రల్లో జీవించడంతో ప్రతీ సన్నివేశం బాగా పండింది. డిఫరెంట్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌ను ఫర్జానా చాలా సులభంగా, అలవోకగా పోషించారు. చిన్నవాడైనా పిల్లాడు తన వయసుకు మించిన పరిణతితో ఆకట్టుకొన్నారు. మిగితా పాత్రల్లో కనిపించిన వారు తమ క్యారెక్టర్ల డెప్త్ మేరకు ఫర్వాలేదనిపించారు. ఈ సినిమాకు ప్రధానంగా సినిమాటోగ్రఫి, మ్యూజిక్ పూర్తిస్థాయిలో సపోర్టుగా నిలిచాయి. బ్యాక్ గ్రౌండ్ స్కోరు సన్నివేశాలను ఎమోషనల్‌గా మార్చాయి. ఆటవీ ప్రాంతం, గ్రామీణ ప్రాంతంలో సాగే సినిమా కావడంతో పల్లె, అడవి అందాలను చక్కగా కెమెరాలో బంధించారు. సాధారణంగా భారీ బడ్జెట్ సినిమాలను రూపొందించే కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కే నారాయణ తొలి ప్రయత్నంగా కంటెంట్ ప్రధానమైన సినిమాతో రావడం కొంత ఆశ్చర్యం కలిగిస్తుంది. అయితే మంచి ఉన్నత నిర్మాణ విలువలతో ఈ సినిమాను అందించారు. చైల్డ్ డ్రామా, మదర్, సన్ రిలేషన్స్, సైకాలజీ సర్వైవల్ థ్రిల్లర్స్ చూడాలనుకొనే వారికి బాలన్: ది బాయ్ చక్కటి ఆప్షన్. కాకపోతే కొంత ఓపికగా చూస్తే మంచి అనుభూతి కలుగుతుంది.






PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com